# ఫారం - 1

(ఆంధ్ర ప్రదేశ్ మెట్రోపాలిటన్ ప్రాంతం మరియు పట్టణాభివృద్ధి అథారిటి చట్టం, 2016 లో విభాగం 29(4) క్రింద)

అసకపల్లి గ్రామంలో ఎ.36.05 సెం. భూమిని భూ సమీకరణ పథకం క్రింద తీసుకొనుటకు ఉద్దేశించబడిన ప్రచురణ

సూచన: G.O.Ms.No. 72 MA & UD (ఎం) శాఖ, తేది:25.01.2020.

&&&

1. పై సూచనలకు లోబడి, క్రింద తెలిపిన షెడ్యూల్ 1 లో ప్రకటించబడిన భూములను భూ సమీకరణ పథకం క్రింద తీసుకొనుటకు ప్రతిపాదించడమైనది.

   (i) ఇందుపై ఆసక్తి గల వ్యక్తుల నుండి నోటిఫికేషన్ ప్రచురించిన 15 దినముల లోగా అభ్యంతరాలు మరియు సలహాలు ఫారం- 2 లో స్వీకరించబడును.

   (ii) భూ సమీకరణ పథకం క్రింద షెడ్యూల్ 2 లో పొందుపరిచిన భూములకు సంబందించిన అతుకుబడిదారులు/అనుభవదారులు స్వచ్చందంగా అంగీకారం తెలుపుతూ ఫారం 3 నందు దరఖాస్తులను ఈ నోటిఫికేషన్ ప్రచురించిన 15 దినములలో దిగువ సంతకం చేసిన అధీకృత అధికారి వారికి అందజేయవలెను.

2. భూ సమీకరణ పథకముకు సంబందించిన వివరములు భూ సమీకరణ అధీకృత అధికారి, సబ్బవరం తహసీల్దార్ వారు కార్యాలయము నందు పని వేళలలో తనిఖీ కొరకు అందుబాటులో ఉంచడమైనది మరియు విశాఖపట్నం మెట్రో పాలిటన్ రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ వెబ్ సైట్ www.vmrda.gov.in నందు పొందుపరచడమైనది.

3. ఈ పథకము యొక్క వివరములను గ్రామములో భూ సమీకరణ పథకము యొక్క భాగస్వాములతో ఈ క్రింది తెలిపిన తేదిలలో సంప్రదింపులు జరుపబడును.

| తేది | సమయం | రెవిన్యూ గ్రామం | గ్రామ పంచాయితీ | నివాస వేదిక |
|---|---|---|---|---|
| 01.02.2020 | ఉ.11.00 గం.లకు | అసకపల్లి | అసకపల్లి | గ్రామ సచివాలయం |

4. గడువు తేది ముగిసిన తదుపరి వచ్చు అభ్యంతరములు/సలహాలు మరియు స్పష్టత లేని అభ్యంతరములు తిరస్కరించబడును.

5. నిర్దేశిత గడువు సమయములో వచ్చిన అభ్యంతరములు/సలహాలు తహసిల్దార్ వారి కార్యాలయములలో తేది 12.02.2020 సమయము ఉ.11.00 గం.లకు నందు విచారణ చేయుటకు స్వయముగా గానీ లేదా సంబందిత న్యాయవాది ద్వారా కాని తెలియపరచుకొనుటకు అవకాశము కలదు.

జతపరచబడినవి: (1) అభ్యంతరములు/ సలహాలు తెలుపుటకు ఫారం -2

(2) భూ యజమానులు సమ్మతి తెలుపుటకు ఫారం -3

ప్రాంతం :సబ్బవరం

తేది:27-01-2020

(ఎస్.డి అనిత) 27/1/2020

భూ సమీకరణ అధీకృత అధికారి,సబ్బవరం

మరియు

ప్రత్యేక ఉప కలెక్టర్, ఎ.పి ఐ.ఐ.సి

షెడ్యూల్ I

భూ సమీకరణ లో చేరిన పరిధి

| జిల్లా : విశాఖపట్నం | | | మండలం : సబ్బవరం | | | |
|---|---|---|---|---|---|---|
| వ. నెం. | రెవిన్యూ గ్రామం | విస్తీర్ణం (ఎ. - సెంట్లు) | చేరిన గ్రామ పంచాయితీలు | చేరిన శివారు గ్రామాలు | గ్రామం | సెన్సస్ ప్రకారము గ్రామం కోడ్ |
| 1 | **అసకపల్లి** | 36.05 | అసకపల్లి | ఎరుకునాయుడు పాలెం, నక్కవానిపాలెం, ఎర్రవానిపాలెం, సున్నబట్టీలు | అసకపల్లి | 586054 |

ప్రాంతం : సబ్బవరం

తేది: 27-01-2020.

(ఎస్.డి అనిత)

భూ సమీకరణ అధీకృత అధికారి,సబ్బవరం

మరియు

ప్రత్యేక ఉప కలెక్టర్, ఎ.పి ఐ.ఐ.సి

| షెడ్యూల్ 2. భూ సమీకరణ లో చేరిన పరిధి యొక్క వివరములు | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| జిల్లా : విశాఖపట్నం | | | | గ్రామం :అసకపల్లి | | | | | |
| వ. నెం. | సర్వే నెం. | సబ్-డివిజన్ నెం. | మొత్తం విస్తీర్ణం (ఎ.-సెంట్లు) | వర్గీకరణ | భూ సమీకరణ లో చేరిన విస్తీర్ణం (ఎ.-సెంట్లు) | హద్దులు (సర్వే / సబ్-డివిజన్ నెం.) | | | |
| | | | | మెట్టు/ పల్లం | | తూర్పు | పడమర | ఉత్తరం | దక్షిణం |
| 1 | 87 | 1 TO 8 | 17.40 | ప్రభుత్వ మెట్టు | 17.40 | 90 | 81 | 1 | 84,88 |
| 2 | 1 | - | 257.31 | ప్రభుత్వ మెట్టు | 18.65 | సబ్బవరం | ఇరువాడ | 16,26 | 86,87,31 |

ప్రాంతం : సబ్బవరం

తేది: 27-01-2020.

(ఎస్.డి అనిత)

భూ సమీకరణ అధీకృత అధికారి,సబ్బవరం

మరియు

ప్రత్యేక ఉప కలెక్టర్, ఎ.పి ఐ.ఐ.సి